# ఎట్లుండె గజ్వేల్.. ఎట్లయ్యింది

- ఓటే మీ తలరాత మారుస్తది
- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలు, జీఎస్టీ పెంచింది
- ఇండ్లు మంజూరైన వాళ్లకు జనవరిలో కిస్తీ డబ్బులేస్తాం
- సీసాలు, పైసలకు మోసపోవద్దు
- ఆర్థిక, వైద్యరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు



గజ్వేల్ రోడ్‌షోకు హాజరైన మహిళా కార్యకర్తలు

గజ్వేల్, నవంబర్ 20: ఓటు మూడొద్దుల మురిపెం కాదు.. ఐదేండ్ల భవిష్యత్‌ను నిర్ణయించే ఓటు మన తలరాతను మారుస్తది. పనిచేసే ప్రభుత్వాన్ని దీవించాలి.. అనిఆర్థిక, వైద్యరోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన రోడ్‌లో పాల్గొని ప్రసంగించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో గజ్వేల్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఎట్లుండె గజ్వేల్ ఎంతలా మారిందో గమనించాలన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నీళ్ల తండ్లాడిన గజ్వేల్ ప్రస్తుతం మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల నుంచి నల్గొండ, మెదక్‌కు నీళ్లను పంపుతున్నదన్నారు. ఎండకాలంలో మత్తడి దుంకుతున్న చెరువులు, చెక్‌డ్యాంలను చూస్తున్నామన్నారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్నవారంతా చుక్క నీళ్లను కూడా గజ్వేల్‌కు తీసుకురాలేదని ఆరోపించారు. ప్రస్తుత గజ్వేల్ దవాఖానలో మెరుగైన వైద్యం అందుతున్నదన్నారు. 24 గంటల ఉచిత కరెంట్‌తో రైతుల ఆర్థిక పరిస్థితి మారిందన్నారు. గజ్వేల్ రింగ్ రో డ్డు, రెడియల్ రోడ్లు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. గజ్వేల్‌లో తప్పిపోయి అవతలి పార్టీ వాళ్లు ఎమ్మెల్యే అయితే కేసీఆర్ వేసిన రోడ్లకు డాంబర్ కూడా వేయరని, ఆగమయిపోతామన్నారు. కరోనా సమయంలో కనిపించని వాళ్లు ఇప్పుడొచ్చి ఏదేదో మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

**భూములు తీసుకుంటామనడం అబద్ధం**

ప్రభుత్వ భూములను తీసుకుంటామని కొంత మంది వచ్చి చెబుతున్నారంటే అది పచ్చి అబద్ధమన్నారు. స్వరాష్ట్రంలో కేసీఆర్ సీఎం కావడంతో గజ్వేల్‌లో భూముల విలువ పెరిగిందన్నారు. కడుపునిండా అన్నం పెట్టేలా సోనామసూరి సన్నబియ్యన్ని రేషన్ ద్వారా పంపిణీ చేస్తామన్నారు. ఇండ్లు మంజూరైన వాళ్లకు జనవరిలో మొదటి కిస్తీ డబ్బులేస్తామని, ఇల్లు మంజూరు కాని వారికి మంజూరు చేస్తామన్నారు.



కేసీఆర్, హరీశ్‌రావు మాస్క్‌లతో కార్యకర్తలు

## ‘ఆర్‌అండ్‌ఆర్’కు అండగా కేసీఆర్

ఆర్‌అండ్‌ఆర్ కాలనీవాసులకు కేసీఆరే మాట ఇచ్చారని, తప్పకుండా తనే అన్ని సమస్యలు పరిష్కరిస్తారని మంత్రి అన్నారు. గజ్వేల్ భవిష్యత్‌ను నిర్ణయించే కేసీఆర్‌కే ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీ గ్యాస్ సిలిండర్‌ను రూ.1200 చేసిందని, కేసీఆర్ మాటిస్తే తప్పక చేస్తారన్నారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి, ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, వైస్ చైర్మన్ జకియొద్దీన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెండే మధు, నవాజ్‌మీరా, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, రవీందర్‌రావు కొట్టాల యాదగిరి ఉన్నారు.



ప్లకార్డులతో కౌన్సిలర్ శిరీషారాజు





గజ్వేల్ రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు


# కేసీఆర్‌కు లక్ష మెజార్టీ ఖాయం

- సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి
- మళ్లీ ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలి
- రోడ్‌షోలో మంత్రి హరీశ్‌రావు
- భారీగా తరలివచ్చిన గులాబీ దండు

ములుగు, నవంబర్ 20: ఏ గ్రామానికి వెళ్లినా సీఎం కేసీఆర్ పట్ల ప్రజలు చూపుతున్న ఆదరణను చూస్తుంటే గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపుపొందడం ఖాయమైనట్లుగా అనిపిస్తున్నదని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రం ములుగులో మండల ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ పేర్యాల రవీందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో నిర్వహించిన రోడ్‌షోకు మండలంలోని అన్ని గ్రామాల, ప్రజలు, మహిళలు గులాబీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ రోడ్‌షోలో అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డితో కలిసి పాల్గొన్న మంత్రి మాట్లాడారు. భారీగా తరలివచ్చిన జనసమూహాన్ని చూస్తుంటే రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కొలువుదీరడం ఖాయమైనట్లు అనిస్తున్నదని ఆనందం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ రాకతో రాష్ట్రానికి వెలుగు వచ్చిందన్నారు. తాగు, సాగు, విద్యుత్ సమస్యలు తీరాయన్నారు. పింఛన్ పెంచడంతో వితంతువు, బీడీ కార్మికులు, దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఓటు వేసే ముందు ఒక్కసారి నాడు, నేడు ఉన్న వాస్తవ పరిస్థితులను గమనించాలని కోరారు. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసి మూడు రోజుల్లోనే బ్యాంకు ఖాతాల్లో పైసలు వేసిన రైతుపక్షపాతి సీఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీలో అధికారంలోకి వస్తే రాష్ట్రం ఆగమవుతుందని, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి బాటలో నడుపుతున్న కేసీఆర్ చేతిలో పాలన ఉంటేనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే సన్న బియ్యం పంపిణీ, కేసీఆర్ బీమా పథకాలు అందిస్తామన్నారు. అన్ని కులాలు బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్నాయని, తన ఊపిరి ఉన్నంత వరకు సిద్దిపేట ప్రజలకు చేసినట్లుగానే గజ్వేల్ ప్రజలకు సైతం సేవా చేసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బట్టు మాధవీ అంజిరెడ్డి, జడ్పీటీసీ నర్సంపల్లి జయమ్మ అర్జున్‌గౌడ్, ఎంపీపీ పెద్దబాల్ లావణ్య అంజన్‌గౌడ్, బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కుక్కల బాబుగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ వీరన్నగారి దేవేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కూడూరి భూపాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు గణేశ్‌గుప్తా, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు దుంబాల లింగారెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి మహదేవుని శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ లింగ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



ములుగులో మంత్రి హరీశ్‌రావు రోడ్‌షోకు తరలివచ్చిన గులాబీ శ్రేణులు, ప్రజలు



మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు



వర్గల్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

## మన బతుకులు మార్చేది కేసీఆరే..

**ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు**

వర్గల్, నవంబర్ 20: సంజీవ రావు, విజయరామారావు, గీతా రెడ్డి, నర్సారెడ్డి ఇలా ఎవరొచ్చినా మన బతుకులు మార్చేది కేసీఆర్ ఒక్కరేనని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్గల్ మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గత కాంగ్రెస్, టీడీపీ పాలనలో కనీసం ఇంటింటికీ కుండెడు మంచి నీళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. చౌదర్‌పల్లి బంధంచెరువు, వర్గల్ పెద్దచెరువులో ఒకప్పుడు బతుకమ్మ లేద్దామంటే సుక్క బొట్టు నీళ్లుండేవి కావని, నేడు మిషన్ కాకతీయ పనులతో ఏడాదిపొడవునా నీళ్లతో కళకళలాడుతున్నాయన్నారు. ఇంటింటికీ మంచినీళ్లు ఇచ్చుకున్నం 24 గంటల ఉచిత కరెంట్ తెచ్చుకున్నం, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్లు పెంచుకున్నామన్నారు. వర్గల్ భూనిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. వర్గల్ ప్రజలు గంపగుత్తగా మరోసారి కారుగుర్తుకు ఓటేసి అండగా నిలబడాలని కోరారు.ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఈల వేస్తున్న వృద్ధుడు